www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 354 | Rangareddy | Editor : Yela Purushotham | 13 Friday,March,2026 | Pages : 4+ | Price : 3/-

## లిమ్స్ హాస్పిటల్ సేవలు భేష్

### - మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి-

- లిమ్స్ కార్డియాలజీ హాస్పిటల్ ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి






రాజేంద్రనగర్, మార్చి 12(నగరనిజం ప్రతినిధి):పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ తక్కువ ధరకే కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తున్న లిమ్స్ హాస్పిటల్ యాజమాన్యాన్ని మాజీ హోం మంత్రి సబితా ఇంద్రారెడ్డి అభినందించారు. వైద్యవృత్తి ఎంతో పవిత్రమైనదన్న సబితా ఇంద్రారెడ్డి.... డబ్బుల కోసం ప్రాధాన్యత ఇవ్వకుండా పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. గురువారం నాడు శంషాబాద్ పరిధిలోని తొండుపల్లి వద్ద నెలకొల్పిల లిమ్స్ హాస్పిటల్స్ న్యూరాలజీ, కార్డియాలజీ ఆసుపత్రి ప్రారంభోత్సవ వేడుకలో సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. వైద్యం సామాన్యుడికి అందుబాటులో లేక పోతున్న ఈరోజుల్లో తక్కువ ధరకే కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొంటున్న లిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు తోపాటు ఇతర సహచర వైద్య బృందాన్ని ఎంతగానో అభినందించారు. దిన దినదినాభివృద్ధి చెందుతున్న శంషాబాద్ ప్రాంతంలో న్యూరాలజీ, కార్డియాలజీ ఆసుపత్రి అందుబాటులోకి రావడం అభినందనీయమని సబితా ఇంద్రారెడ్డి ప్రశంసించారు. ఇందుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరినీ ఆమె అభినందించారు. శంషాబాద్ వద్ద అత్యాధునిక వైద్య సేవలతో కూడిన కార్డియాలజీ ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన నేపథ్యంలో ఈ ఆసుపత్రి శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంత ప్రజానీకానికి ఎంతగానో ఉపయోగపడుతుందని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శంషాబాద్ లో లిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేశాక అతి తక్కువ కాలంలో ప్రజల హృదయాలను గెలుచుకున్న తీరు అభినందనీయమన్నారు. ఆసుపత్రికి వచ్చే సామాన్య మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకోవాలని సబితా ఇంద్రారెడ్డి సూచించారు. ఈ మేరకు లిమ్స్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామరాజ్ తో పాటు ఇతర సహచర వైద్య బృందానికి సబితా ఇంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని లిమ్స్ ఆసుపత్రి యాజమాన్యం శాలువా కప్పి ఘనంగా సన్మానించింది. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల్ మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, మల్కారం సహకార బ్యాంకు మాజీ చైర్మన్ బూరుకుంట సతీష్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు చిలకమర్రి నరసింహ, కొనమొల్ల శ్రీనివాస్, మంచర్ల మోహన్ రావు (బీఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), చిన్నగండు రాజేందర్, చిలకమర్రి పరంధాములు, గౌస్ పాషా, వెంకట్ రెడ్డి, హనుమంతు ముదిరాజ్, గుంటి చరణ్ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేసిన డా.చీకోటి ప్రవీణ్ కుమార్ మరియు ఈ కార్యక్రమంలో సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ తుమ్మలూరు సీనియర్ నాయకులు కృష్ణ యాదవ్ మరియు రఘువీర్.తదితరులు పాల్గొన్నారు. మహేశ్వరం మార్చి 12 (నగరనిజం)

## సింగల్ పేరెంట్ విద్యార్థులకు ఆర్థిక చేయూత

- ఇరవైవేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఉపాధ్యాయులు ఎం జానకి రాములు





కొల్లాపూర్ మార్చి 12 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రభుత్వ ఉన్నత పాఠశాల మహమ్మదాపూర్ లో గురువారం పాఠశాల వార్షికోత్సవం మరియు పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై పానగల్ ఎంఈఓ పాఠశాల జిహెచ్ఎం సి ఆనంద్ మాట్లాడుతూ... పాఠశాల ప్రగతిని మరియు విద్యార్థుల మంచి మార్కులతో భవిష్యత్తులో మంచి స్థానాలకు చేరుకోవాలని పాఠశాలకు తల్లిదండ్రులకు మనం పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన సింగిల్ పేరెంట్ కలిగిన విద్యార్థులకు ఇరవైవేల నగదును పాఠశాల ఉపాధ్యాయులు ఎం జానకి రాములు విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో మెలిగి మంచి పౌరులుగా మంచి ఉన్నత స్థానంలో చేరుకోవాలని సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పి శ్రీరాములు, జి విజయ్ కుమార్, బి విజయ్ కుమార్, కె పరంధామయ్య, ఎం జానకి రాములు, శైలజ, ప్రసన్నలక్ష్మి, గోవిందు మరియు శ్రీశైలం, క్రాఫ్ట్ సుజాత, సి ఆర్ పి రమాదేవి పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

- భువనగిరి మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలని భువనగిరి మాజీ ఎంపీ భూర నర్సయ్య గౌడ్ అన్నారు. తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడలో నిర్మిస్తున్న అంతర్జాతీయ ఫ్రూట్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నిర్మాణం కోసం పేద ప్రజల భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడంతో గురువారం భూములు కోల్పోయిన రైతులకు మద్ధతుగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన భూముల పరిశీలనకు భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ బీజేపీ నాయకులు, రైతులతో కలిసి ఆ భూములను పరిశీలించారు. అనంతరం మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ... ఎన్నో ఏండ్లుగా ఎస్సీ, బీసీ రైతులు సాగు చేసుకుంటున్న భూములను ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా ప్రభుత్వం తమ ఆధీనంలోకి తీసుకోవడంతో రైతులు ఎంతో ఆవేదనకు గురవుతున్నారని వారు అన్నారు. ఆ భూముల సాగుపైనే అధారపడి జీవిస్తున్న ఎంతో మంది రైతుల కుటుంబాలు ఈ రోజు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ ఏనాడూ వ్యతిరేకం కాదని.. కానీ అభివృద్ధి పేరిట రైతులకు అన్యాయం చేయడం సరికాదని హితవు పలికారు. ఈ ప్రభుత్వం స్పందించి రైతులకు తక్షణమే తగిన కాంపెన్సేషన్‌తో పాటు హౌసింగ్ ప్లాట్స్ కేటాయించి న్యాయం చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని.. ఏ ఒక్క రైతు కూడా అధైర్యపడాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొత్త రామ్ రెడ్డి, బాచిగాళ్ళ రమేష్, కొంద్రు పురుషోత్తం, కందాల బల్దేవ్ రెడ్డి, కరాడి శ్రీలత అనిల్, బిక్షపతి, యూసుఫ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

- రైతుల కష్టాలు, గోస ఈ ప్రభుత్వానికి పట్టడం లేదా ?
- బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు బద్రీనాథ్ గుప్త



ఇబ్రహీంపట్నం, మార్చి 12 ( నగరనిజం ) : యాసంగి సీజన్ ముగియడానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉన్నప్పటికీ రైతులు ఆశగా ఎదురుచూస్తున్న రైతుబంధు నిధులు ఇప్పటికీ విడుదల చేయకపోవడం విడ్డూరం అని బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు, బోడకొండ మాజీ ఉపసర్పంచ్ వనపర్తి బద్రీనాథ్ గుప్త అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ... పంటలు సాగు చేయడానికి రైతులు అప్పులు చేసి వడ్డీలు చెల్లిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. ఈ పరిస్థితుల్లో రైతులకు అండగా ఉండాల్సిన ప్రభుత్వం మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రైతుల కష్టాలు, రైతుల గోస ఈ ప్రభుత్వానికి వినిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రైతులకు పెట్టుబడి సాయం అందించే గొప్ప పథకమైన రైతుబంధును ప్రవేశపెట్టిన నాయకుడు కేసిఆర్ అని గుర్తు చేశారు. అలాంటి రైతు అనుకూల పథకాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని దుయ్యబట్టారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఎన్నికల్లో రైతులకు అండగా ఉంటామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు రైతుల కళ్ళలో మట్టి కొడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుబంధు నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

## యాస సత్య రాములమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా నాయకులు, గ్రామ పెద్దలు



వలిగొండ మార్చి 12:( నగర నిజం)..యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన యాస అంజిరెడ్డి తల్లిగారు యాస సత్య రాములమ్మ అనారోగ్యంతో మరణించారు. ఆమె అంతిమయాత్రను గ్రామంలో శోకసంద్రంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు జిల్లా నాయకులు, గ్రామ పెద్దలు ఆమె పార్థివ దేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అంతిమయాత్రలో డిసీసీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి, యాస నరేందర్ రెడ్డి, ఎన్నారై సురేందర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, ముద్రసాని శ్రీధర్ రెడ్డి, ముద్రసాని నరోత్తమ రెడ్డి, గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులు మర్ల మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య, యూత్ అధ్యక్షులు మహేష్ బజరంగ్, యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గంజాయితో ఇద్దరు యువకులు అరెస్ట్



నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, 12 మార్చి: నమ్మదగిన సమాచారం మేరకు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 11.03 తేదీన సాయంత్రం 6 గంటల సమయంలో మల్లికార్జున నగర్ కమాన్ సమీపంలోని ఓపెన్ గ్రౌండ్ వద్ద అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు గంజాయితో సంచరిస్తున్నారనే సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు ఉమెన్ ఎస్సై మౌనిక ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. అక్కడ అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని చెక్ చేయగా వారి వద్ద సుమారు 1 కిలో 50 గ్రాముల గంజాయి లభ్యమైంది. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా వారి పేర్లు కొల్లిపాక కౌశిక్ (వయసు 23), నివాసం మల్లికార్జున నగర్, దమ్మాయిగూడ, దేవేంద్ర (వయసు 22), నివాసం మల్లికార్జున నగర్‌గా గుర్తించారు. వారు గంజాయి విక్రయిస్తున్నట్లు విచారణలో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. అనంతరం విచారణ పూర్తిచేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ప్రైవేటు బిల్లుతో బీసీలను మోసం చేస్తే సహించం బీసీ ఇంటలెక్చువల్ ఫోరం,బీసీ పొలిటికల్ ఫ్రంట్ హెచ్చరిక





మొయినాబాద్..(హైదరాబాద్),మార్చి 11 (నగర నిజం):42 శాతం బీసీ రిజర్వేషన్లను తమిళనాడు 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీల రక్షణ చట్టం ఏర్పాటు చేయడ జనగణలో కులగననని అంశాన్ని పొందుపరచటం ...మహిళా రిజర్వేషన్ల లో బీసీ మహిళలకు సబ్కోటాని రూపొందించడం ఈ అంశాలపై బీసీ ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ మాజీ ఐఏఎస్ టీ చిరంజీవులు,బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ బీసీ పొలిటికల్ ఫ్రంట్ వైస్ ఛైర్మన్ ఎస్ దుర్గయ్య గౌడ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్స్ అయిలి వెంకన్న గౌడ్, ఎలికట్ట విజయకుమార్ గౌడ్ ,అంబాల నారాయణ గౌడ్, బత్తిని కీర్తి లత,దామోదర్,నాగభూషణం జంగం,ఎర్రమాద వెంకన్న నేత ,చెన్నై శ్రీకాంత్ ,లింగేష్ యాదవ్, కర్నాటి మనోహర్, రాపోలు జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొని మట్లాడారు .తిర్మనాలు బీసీలకు సంబంధించిన రిజర్వేషన్లను తొమ్మిదవ షెడ్యూల్ లో వెంటనే చేర్చాలన కేంద్ర ప్రభుత్వంలో బీసీల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా బీసీ మంత్రిత్వ శాఖ వెంటనే ఏర్పాటు చేయాలి. దేశవ్యాప్తంగా జరుగబోయే జాతీయ జనగణనలో బీసీలను కులాల వారీగా లెక్కించాలి. మహిళా రిజర్వేషన్ల బీసీ మహిళలకు ప్రత్యేక సబ్ కోటా కేటాయించాలి. బీసీల రక్షణకై ప్రత్యేక బీసీ రక్షణ చట్టం వెంటనే తీసుకురావాలి. బీసీల అభివృద్ధి కోసం ప్రతి సంవత్సరం కనీసం ?50,000 కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. పెండింగ్లో ఉన్న బీసీ విద్యార్థుల ఫీజ్ రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి. బీసీ కార్పొరేషన్లకు అవసరమైన బడ్జెట్ నిధులు వెంటనే కేటాయించాలి. బీసీలపై అమలవుతున్న క్రిమినల్ విధానాలను వెంటనే ఎత్తివేయాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో బీసీలకు ప్రమోషన్లలో రిజర్వేషన్ కల్పించాలనీ డిమాండ్ చేశార తదితర డిమాండ్లతో కూడిన తీర్మానాలు చేయడం జరిగింది.

# 14 నుంచి 10వ తరగతి పరీక్షలు

- రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు
- విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయండి
- విద్యార్థులకు సూచించిన విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా



హైదరాబాద్ మార్చి12 (నగరనిజం న్యూస్);తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్టికెట్లు పొందొచ్చు. విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించారు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్టికెట్లపై క్యూఆర్ కోడ్ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్గా ఓపెన్ అవుతుంది. పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.

# బాటసారుల క్షేమం కోరి చలి వేంద్రాల ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించండి

- సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం
- వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు వెల్లడి



హైదరాబాద్ మార్చ్ 12 (నగరనిజం న్యూ స్ ); బాటసారుల క్షేమం కోరి చలి వేంద్రాల ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు కోరారు.ఈ మేరకు గురువారం సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించారు.సమ సమాజము బాగు కోరి వి ఆర్ 4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఎన్నో శుభ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సందర్భములో భాగంగా ప్రతి నెల ఉచిత పూజా సామాగ్రిలతో కూడిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత సంకల్పం చేపట్టడం జరిగినదని వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరుస్తూ, గత 16 జనవరి రోజున చేసుకొన్న దరఖాస్తు ప్రకారం ఫిబ్రవరి నెల 1 న తలపెట్టిన పూజకు మున్సిపల్ సిబ్బంది పెట్టిన ఇబ్బందులను పరిగణలోకి తీసుకోవడం జరిగినది.జరిగిన పరిణామాలను దృష్టిలో పెట్టుకొనీ 21 ఫిబ్రవరి రోజున చేసుకొన్న దరఖాస్తు ప్రకారం 14 మార్చి రోజున వ్రతం చేయాలని నిర్ణయించడం జరిగినది. అందుకు అనుమతి రానందున మార్చి 2 న మరొక్కసారి విన్నవించుకోవడం, అందుకు సంబంధిత మునిసిపల్ అధికారుల అలసత్వం వలన మార్చి 14 న తలపెట్టిన పూజా కార్యక్రమం రద్దు చేయడం జరిగినదని.అట్లాగే ప్రతి సంవత్సరం మాదిరి ట్రస్టు తరపున 9 చోట్ల ఉచిత మంచి నీటి చలి వేంద్రాలను ఏర్పాటు చేస్తామని రెండు నెలల క్రితం 16 జనవరి రోజున వి.ఆర్.4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున దరఖాస్తు ఇవ్వడం జరిగినది. అందుకు గాను మున్సిపల్ అధికారుల స్పందన కరువై నందున చలివేంద్రాలను మొదలు పెట్టలేక పోయామని ఆవేదన వ్యక్తం చేసారు.ఇట్టి విషయమై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు అన్ని విషయాలను వివరిస్తూ వ్రాత ప్రతులను జతపరుస్తూ వి.ఆర్.4 సహయోగ్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం రోజున వ్రాత పూర్వక పిర్యాదు దాఖలు చేయడం జరిగినది. సమాజ శ్రేయస్సు దృష్ట్యా ట్రస్టు తలపెట్టిన పూజా కార్యక్రమం రాబోయే 2 ఎప్రిల్ రోజున దిగ్విజయంగా చేయడానికి గాను ఇట్టి విషయాలపై తగిన విధంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా మాకు అనుమతి ఇప్పించ గలరని మనవి చేసుకోవడం, మరియు రహదారి బాటసారుల క్షేమం కోరి చలి వేంద్రాల ఏర్పాటు చేయడానికి అవకాశం కల్పించాలని కోరుకోవడం జరిగినది.

# సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో ఫేక్ డాక్టర్ కలకలం



హైదరాబాద్ మార్చ్ 12 (నగరనిజం న్యూస్);సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో ఫేక్ డాక్టర్ కలకలం సృష్టించింది. వైట్ కోట్ వేసుకుని డాక్టర్లా నటించి.. పేషెంట్లను బురిడీ కొట్టించింది. ట్రీట్మెంట్ పేరుతో ఓ రోగికి మత్తు ఇంజెక్షన్ ఇచ్చి 10 తులాల బంగారం అపహరించింది.అనారోగ్యంతో ఓల్డ్ బోయిన్పల్లికి చెందిన సుధారాణి సికింద్రాబాద్ యశోద ఆస్పత్రిలో చికిత్స తీసుకున్నది. ఇవాళ డిశ్చార్జి కావాల్సి ఉంది. ఈ క్రమంలో ట్రీట్మెంట్ పేరుతో పేషెంట్ గదిలోకి వెళ్లిన నకిలీ డాక్టర్.. ట్రీట్మెంట్ పేరుతో రోగి బంధువులను బయటకు పంపించింది. అనంతరం మత్తు ఇంజెక్షన్ ఇచ్చి ఒంటిపై ఉన్న 10 తులాల బంగారం అపహరించింది. అనంతరం అక్కడి నుంచి జారుకుంది. కాసేపటికి రోగి బంధువులు లోపలికి వెళ్లి చూడగా ఒంటిపై బంగారం కనిపంచకపోవడంతో ఆందోళన చెందారు. దీనిపై యాజమాన్యాన్ని సంప్రదించగా.. ఆమె ఎవరో తెలియదని సమాధానం ఇచ్చారు. దీంతో రోగి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫేక్ డాక్టర్ కలకలం నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా, నర్సింగ్ స్టాఫ్ రూమ్ వద్ద సీసీ కెమెరాల్లో నకిలీ డాక్టర్ కదలికలు రికార్డయ్యాయి. తెలిసిన వ్యక్తేనా? లేక బయటి వ్యక్తినా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# యాసంగి పంట రైతు భరోసా రాక రైతులు అప్పుల పాలవుతున్నారు



- అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు
- బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు ఆవేదన

హైదరాబాద్ మార్చ్ 12 (నగరనిజం న్యూస్‌బి);: కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను సమాయానికి ఇవ్వడం లేదని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు ఆరోపించారు. యాసంగి పంట రైతు భరోసా రాక రైతులు అప్పుల పాలవుతున్నారని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డికు రామచందర్ రావు బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసాను రూ.15 వేలకు పెంచుతామని హామీ ఇచ్చారని, రైతు భరోసాను పెంచకుండానే రూ.12 వేలకే పరిమితం చేశారని విమర్శించారు. ప్రాజెక్టుల నీళ్లు కాల్వలకు రాక పంటలు ఎండిపోతున్నాయని, అప్పులతో రైతులు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలతో విద్యార్థులకు ఇబ్బంది తప్పట్లేదని, ప్రభుత్వ దవాఖానాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత మాజీ సిఎం కెసిఆర్ ప్రజల సమస్యలపై మాట్లాడే బాధ్యతను విస్మరించారని రామచందర్ రావు పేర్కొన్నారు.

# మార్కులే జీవితము కాదు

## ఒత్తిడిలకు గురికాకండి డాక్టర్ లిల్లీ మేరి

కొడంగల్ మార్చ్ 12 (నగరనిజం న్యూస్ ): విద్యార్థి దశలో అత్యంత కీలకమైన మలుపు పదవ తరగతి. పరీక్షల్లో ప్రతిభను చూపాలని తపన విద్యార్థులలో ఉండాలి. చదువుతున్న సబ్జెక్టు పై పూర్తిస్థాయి పట్టు సాధించాలి .ఇక్కడి నుంచే ప్రతి ఒక్కరి భావి ప్రణాళికలు మొదలవుతాయి. తుది పరీక్షల ఒత్తిడి ఎక్కువగానే ఉంటుంది. దీన్ని జయించలేక కొందరు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ ఒత్తిడి బారిన పడకుండా సునాయాసంగా పదో తరగతి ఉత్తీర్ణుల అవ్వాలంటే ముందస్తు ప్రణాళికతో సన్నద్ధం కావాలి. ప్రాథమిక అంశాలపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించినట్లయితే విద్యార్థులు ఎక్కువగా ఒత్తిడికి గురికారు. ఆందోళన చెందకుండా విషయాలు పై పట్టు సాధించేందుకు ఏకాగ్రతతో చదువుపై దృష్టి సాధించాలి. ఇందుకోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. మేమున్నామనే భరోసా అందించాలని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు

### పరీక్షల తర్ఫీదుకు కొన్ని ముఖ్య సూత్రాలు:

పరీక్షలను ఒక పండగల భావించాలి. మీలోని ప్రతిభను వెలికి తీయటమే అన్ని పరీక్షల లక్ష్యం అనేది గుర్తించాలి. వివేకానందుని బోధలను అనుసరించాలి. పరీక్షలకు ముందు బెరుకు సహజము. మనో ధైర్యము పెంచుకోవడం ద్వారా ఈ సమస్యను మీరు గమించవచ్చు. మనో నిబ్బరము, పరీక్షల నుంచి మీ దృష్టిని మల్లిస్తున్న అంశాలను గుర్తించి, తొలగించుకుంటే సరిపోతుంది. యోగా, మీ బుద్ధి, మనసు, దేహాలను ఏకోన్ముఖం చేసి మీ కేంద్రీకరణ శక్తిని పెంచుతుంది. మీ ప్రత్యర్థిని మీలోనే కనుగొనండి. మీ తల్లిదండ్రుల ఉద్దేశాలను ప్రశ్నించకండి. ప్రకృతితో గడపండి. మంచి పుస్తకాలు చదవండి. మీకు ఇష్టమైన పనులు చేయండి అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి అన్నారు

### బద్దకాన్ని వీడాలి:

బద్దకాన్ని, వాయిదా తత్వాన్ని వీడి చదువు పైన పూర్తి దృష్టి సాధించండి. కాలం విలువైనది. పరీక్షా సమయాలలో ప్రతిక్షణం కీలకమైనది. తెల్లవారుజామున నాలుగు గంటలకే లేచి కఠినమైన విషయాలను చదువుకుంటే బాగా అవగతం అవుతాయి. బాగా చదువుకోవడానికి ఏకువజాము సమయము అత్యంత అనుకూలము. చదువుకునే గది, వాతావరణం ప్రశాంతంగా ఉండాలి. చదివే తప్పుడు సృష్టి మరలితే విలువైన సమయము వృధా అవుతుంది. చదువుకు ఆటంకం కలిగించే అంశాలను గుర్తించి వాటికి దూరంగా ఉండండి. స్నేహితులు, కుటుంబ సభ్యులతో వాదనలు, ఘర్షణలకు దిగవద్దు. మానసికంగా ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలి అని లిల్లీ మేరి పేర్కొన్నారు.



### ఆత్మవిశ్వాసమే ఆయుధం:

ఆత్మవిశ్వాసమే లక్ష్యసాధనకు ప్రధాన ఆయుధం. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులు, సన్నిహితుల సూచనలు ప్రణాళికా భద్ద ప్రిపరేషన్కు దోహదపడతాయి. భయాన్ని వీడి, ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాల్లోకి వెళ్ళగలిగితే సగం విజయం సాధించినట్టే. మనసును ప్రశాంతంగా ఉంచుకొని ఒత్తిడికి గురికాకుండా పరీక్ష హాల్లో ప్రశ్నపత్రం తీసుకోగానే క్షుణ్ణంగా చదివి వెంటనే ఒక ప్రణాళిక రూపొందించుకోవాలి. బాగా వచ్చిన ప్రశ్నలు, కొద్ది లోపంతో వచ్చిన ప్రశ్నలు, రాని ప్రశ్నలను గుర్తించి మొదటగా బాగా వచ్చిన ప్రశ్నలనే రాయాలి. తరవాత కొద్దిగా లోపంతో వచ్చిన ప్రశ్నలు, ఆ తరువాత మిగతా వాటి గురించి ఆలోచించాలి. సమయాన్ని గమనిస్తూ అన్ని ప్రశ్నలకు జవాబులు రాయగలిగేలా జాగ్రత్త పడాలని డాక్టర్ లిల్లీ మేరి అన్నారు

### చేతి రాత బాగుండాలి:

సరళమైన ఆకట్టుకునే చేతిరాతతో ఎగ్జామినర్ లను ఆకట్టుకోవచ్చు. చేతిరాత కనీసం చదివేందుకు వీలుగా ఉండాలి. ప్రశ్నలకు సంబంధించిన జవాబులను సరైన హెడ్డింగ్స్, సబ్ హెడ్డింగ్స్ పెట్టి పాయింట్ వైజ్ గా రాయాలి. ప్రధానాంశాలను అండర్లైన్ చేయాలి. కాగితంపై ఒత్తిపెట్టి రాయవద్దు. పరీక్ష రోజే కొత్త పెన్ను వాడవద్దు. రెండు రోజుల ముందుగానే ఆ పెన్నుతో రాస్తూ అలవాటు చేసుకోవాలని తన అభిప్రాయాన్ని

### వెలిబుచ్చారు తల్లిదండ్రులకు సూచన:

సామాజిక హోదాకు మీ పిల్లల విజయాలను కొలమానం చేయవద్దు. ప్రతి పిల్లవాడిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది దానిని గుర్తించండి. మార్కులే జీవితము కాదు. దాని కోసం పిల్లలపై ఒత్తిడి తీసుకురాకండి. ఇతరుల పిల్లలతో మీ వాడికి పోలికలు తీసుకురావద్దు అని కొడంగల్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లిల్లీ మేరి తన అభిప్రాయాలను వెలిబుచ్చారు

# అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం





నగర నిజం న్యూస్ , జవహర్ నగర్, 12 మార్చి: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ ప్రాంతంలోని పలు కాలనీలలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయనే సమాచారంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ చర్యలు చేపట్టారు. కాప్రా తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారుల బృందం జేసీబీ సహాయంతో పలు ప్రాంతాల్లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి తొలగించారు. ప్రభుత్వ భూములపై అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టిన చోట్ల యంత్రాల సహాయంతో నిర్మాణాలను కూల్చివేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టడం చట్ట విరుద్ధమని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా భవనాలు నిర్మించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అమాయక ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ భూములను అక్రమంగా అమ్మకానికి పెట్టే దందాను సహించబోమని స్పష్టం చేశారు. అలాంటి వారి వివరాలను గుర్తించి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రజలు ఇలాంటి అక్రమ లావాదేవీలకు గురి కాకుండా ముందుగా భూములపై సరైన పత్రాలు, అనుమతులు ఉన్నాయో లేదో తెలుసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కూడా జవహర్ నగర్ పరిధిలో అక్రమ నిర్మాణాలపై నిరంతరంగా తనిఖీలు కొనసాగిస్తామని, ప్రభుత్వ భూములను కాపాడేందుకు కఠిన చర్యలు కొనసాగుతాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

నగరనిజం

13 శుక్రవారం,మార్చి,2026

# వాగ్దానం నిలబెట్టుకున్న ఎల్లంపేట్ వైస్ చైర్పర్సన్ రజిత దేవేందర్ రెడ్డి

- ఆడబిడ్డ వివాహానికి రూ.25 వేల సహాయం



మేడ్చల్ మార్చి 12 (నగర నిజం)ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకు చెందిన వైస్ చైర్ పర్సన్ మేకల రజిత దేవేందర్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. వార్డులో ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తానని అప్పట్లో ప్రకటించిన విషయం తెలిసిందే.ఆ హామీ మేరకు జక్కుల రజిని -- సత్యనారాయణ ముదిరాజ్ దంపతుల ఏకైక కుమార్తె వివాహం సందర్భంగా రూ.25,000 ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు వైస్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం పట్ల స్థానికులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# వివాహ మహోత్సవం సందర్భంగా అన్నదానానికి 25 వేల విరాళం



రాయికల్ మార్చి 12 (నగర నిజం) రాయికల్ మండల కేంద్రానికి చెందిన ఇటిక్యాల ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు గాజంగి రాజేశం మమత దంపతుల వివాహ మహోత్సవ రోజున పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర స్వామి ఇటిక్యాల ఆలయంలో శాశ్వత అన్నదాన కార్యక్రమానికి 25 వేల రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఇందుకు గాను గ్రామ సర్పంచి నీరటి శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కాటిపల్లి గంగారెడ్డి ,కనపర్తి శ్రీనివాస్ డాక్టర్ రఘునాథ్ ఆలయ కమిటీ సభ్యులు మరియు పురోహితులు రామకృష్ణ లు గాజంగి రాజేశం మమతా దంపతులను అభినందించి ఘనంగా సన్మానించారు.

# ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజల దగ్గరికి అధికారులు పోవాలి

## -పూర్తిస్థాయిలో ప్రజలకు పథకాలు- సమస్యలు కానీ ప్రజలకు అందుబాటులో ఉండాలి

- జిల్లాలో నూతనంగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచులు, పట్టణాల్లో కౌన్సిలర్లు ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేయాలి
- సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు





వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 12 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు) వనపర్తి జిల్లా కేంద్రంలోని గురువారం నాడు స్థానిక కళ్యాణ సాయి గార్డెన్స్‌లో 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు, కౌన్సిలర్లకు నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంకు మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నూతనంగా ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులకు పలు కీలక సూచనలు చేశారు. మంత్రి తో పాటు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్య నాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ ఉన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా ఈ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని చెప్పారు. ఇందులో భాగంగా జిల్లాలో ప్రజల చేత నూతనంగా ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులందరూ భాగస్వాములై ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతిరోజూ ఉదయం 2 గంటల పాటు 20 నుంచి 30 ఇళ్లను సందర్శించి, ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి. తద్వారా సమస్యలను పరిష్కరించి ప్రజల మెప్పు పొందాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం దక్కడం గొప్ప విషయమని ఆ పేరును అలాగే నిలబెట్టుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజలతో మమేకం అవ్వడం ద్వారా ప్రజా ప్రతినిధులకు , ప్రజలకు మధ్య ఉన్న బంధం బలోపేతం అవుతుందన్నారు. మనం చేసే ఏ పనైనా పదిమందికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు. రాబోయే రోజుల్లో నిర్వహించబోయే గ్రామ సభల్లోనూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, గృహ జ్యోతి మహాలక్ష్మి ఇందిరమ్మ ఇండ్లు వంటి పథకాలు అన్నింటిని ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అధికారులు కూడా ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును కంప్యూటర్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు కూడా 15 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని సూచించారు. ప్రభుత్వ అధికారులు కూడా జవాబుదారీగా పని చేయాలని ఎవరైనా పాల్పడే పనులు చేస్తే సహించేది లేదని సూచించారు. ప్రజలు అందరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ ఒక గంట పాటు నడక అలవాటు చేసుకోవాలని సూచించారు.వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి మాట్లాడుతూ నూతనంగా గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తమ ఆఫీసులతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాలు వార్డుల్లో నీటి వృధాను ఎలక్ట్రిసిటీ వృధాను అరికట్టాలని తెలియజేశారు. తమ పరిధిలో ఉన్న పాఠశాలలు ఆసుపత్రుల్లో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి వనపర్తి జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో ఉంచే విధంగా పనిచేయాలని సూచించారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రెండున్నర ఏళ్లలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఏప్రిల్ నెలలో నిర్వహించే గ్రామ సభల ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ప్రజాప్రతినిధులకు బంధం దృఢంగా ఉండేందుకే సీఎం రేవంత్ రెడ్డి ఈ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని తెచ్చారన్నారు. సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, కొత్తకోట మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి, అమరచింత మున్సిపల్ చైర్ పర్సన్ జింక సువర్ణ, సర్పంచులు, కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న

- ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్





మహబూబ్ నగర్ జిల్లా: జడ్చర్ల, మార్చ్ 12, (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)జడ్చర్ల మున్సిపాలిటీలోని చంద్ర గార్డెన్లో గురువారం నాడు జడ్చర్ల నియోజకవర్గం ముస్లిం మైనార్టీ సోదరుల కోసం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి , మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కోత్వాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని రంజాన్ మాసం ప్రాముఖ్యతను గుర్తుచేశారు. రంజాన్ పండుగ సౌహార్దం, ఐక్యత, పరస్పర గౌరవాన్ని పెంపొందించే పవిత్రమైన నెల అని తెలిపారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో కలిసి జీవించాలి అని అన్నారు.అలాగే పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు. జడ్చర్ల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బాధితులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని

- సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమీక్ష



మహబూబ్నగర్ జిల్లా నగర నిజం మార్చి 12 (ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)జిల్లాజడ్చర్ల,జడ్చర్ల మున్సిపాలిటీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాడు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పనులపై సంబంధిత శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి ఈ, ఎ ఇ లతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో ఈ పథకం అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.అలాగే నిర్మాణ పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనం పూర్తిగా చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయికి అల్లిపూర్ విద్యార్థులు





రాయికల్ మార్చి 12 (నగర నిజం) రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లిపూర్ విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం పోరండ్ల కిరణ్ , పిడి కృష్ణప్రసాద్ తెలిపారు. ఈనెల 6న మెట్ పల్లి జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అండర్ 14 విభాగంలో 60 మీటర్ల పరుగుల మణి తేజ, అండర్ 20 విభాగంలో విశ్వేశ్ ప్రథమ స్థానం సాధించారు. ఈ మేరకు ఈ నెల 15 న హనుమకొండ లో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

# పైడిమడుగు హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక సరస్వతీ పూజ







కోరుట్ల మార్చి 12 (నగర నిజం) జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం పైడిమడుగు లోని గవర్నమెంట్ హైస్కూల్లో పదవతరగతి పిల్లలకు ప్రత్యేక సరస్వతి పూజ చేయించి హాల్ టికెట్ మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల బృందం, గ్రామ సర్పంచ్ బడుగు భూమేశ్వర్, ఉపసర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, వార్డ్ మెంబర్ ఆకువత్తిని నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.తదనంతరం పిల్లలకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## శంషాబాద్ వద్ద రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్

- దహన సంస్కారాల కోసం ఆర్థిక సాయం అందజేసిన మంత్రి శ్రీహరి







రాజేంద్రనగర్, మార్చి 12 (నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ పరిధిలోని పెద్ద షాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఇద్దరు యువకుల కుటుంబాలను మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ పరామర్శించారు. గురువారం ఉదయం పెద్ద షాపూర్ – మదనపల్లి ప్రాంతంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థి సూరజ్ తో పాటు అతని స్నేహితుడు విక్కీ సింగ్ ప్రాణాలు కోల్పోయారు. లారీ అదుపు తప్పి బైకును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇంటర్ పరీక్ష రాయడానికి గాను శంషాబాద్ లోని పరీక్షా సెంటర్ కు వెళ్తున్న సూరజ్ తో పాటు అతన్ని బైకుపై పరీక్షా కేంద్రానికి తీసుకెళ్తున్న స్నేహితుడు విక్కీ సింగ్ సైతం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఆ సమయంలో అదే రూటులో వస్తున్న మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రమాద స్థలంలో ఆగిన మంత్రి శ్రీహరి ముదిరాజ్.... మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతుల కుటుంబాలను ఓదార్చిన మంత్రి శ్రీహరి ముదిరాజ్.... దహన సంస్కారాల కోసం బాధితుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి ముదిరాజ్ భరోసా ఇచ్చారు. ఎంతో బంగారు భవిష్యత్తు ఉన్న ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటం పట్ల మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మరోవైపు మృతదేహాలకు వెంటనే పోస్టుమార్టం నిర్వహించి బాధ్యత కుటుంబాలకు అప్పగించాలని శంషాబాద్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ సూచించారు.

## బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి

### కొలిపాక మల్లికార్జున్‌కు కేసీఆర్ ఆశీర్వాదం







హైదరాబాద్ , 12 (నగర నిజం ప్రతినిధి):బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలిపాక మల్లికార్జున్ తన జన్మదిన సందర్భంగా ఈరోజు ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను కలిసి ఆయన ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా మల్లికార్జున్‌కు కేసీఆర్ హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, ప్రజా సేవలో మరింతగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.అలాగే ఈ సందర్భంగా మాజీ మంత్రివర్యులు కేటీఆర్ను, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ను కూడా మల్లికార్జున్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. నాయకులతో జరిగిన భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం వంటి అంశాలపై స్వల్పంగా చర్చ జరిగినట్లు తెలిసింది.ఈ సందర్భంగా కొలిపాక మల్లికార్జున్ మాట్లాడుతూ, తన జన్మదినం రోజున పార్టీ అగ్రనేతలు, ప్రముఖ నాయకులను కలుసుకుని వారి ఆశీస్సులు పొందడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తాను మరింత కృషి చేస్తానని చెప్పారు.ఈ భేటీ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మల్లికార్జున్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది.

# గుంతల రోడ్డు... గండాల ప్రయాణం

# "గుంతల మయమైన మైసిరెడ్డిపల్లి దారి"

### మైసిరెడ్డిపల్లి మార్గంలో ప్రజల నిత్య నరకయాతన

### ఇంకెంతమంది ప్రమాదాలకు గురైతే అధికారులు స్పందిస్తారు..?






మేడ్చల్ మర్చి 12(నగరనిజం)ఎల్లంపేట్ మున్సిపల్ పరిధిలోని మైసిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం అత్యంత అధ్వానంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ఒకప్పుడు సాధారణంగా ప్రయాణించే ఈ రహదారి ఇప్పుడు పూర్తిగా గుంతలతో నిండిపోయి ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలు ప్రతిరోజూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలతో నిండిపోవడంతో వాహనాలు తరచూ అదుపుతప్పుతున్నాయి. ముఖ్యంగా రెండు చక్రాల వాహనదారులు గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో వాహనాలపై నుంచి పడిపోతూ తీవ్ర గాయాలకు గురవుతున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదాల్లో ఎంతోమంది గాయపడటమే కాకుండా కొంతమంది అబాసపాలైన ఘటనలు కూడా జరిగినట్లు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండటంతో వాహనదారులు గుంతలను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నారు.

రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. చాలా మంది వాహనదారులు రాత్రి వేళల్లో ఈ మార్గాన్ని ఉపయోగించడానికి కూడా భయపడుతున్నారు.

మైసిరెడ్డిపల్లి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం కూడా లేకపోవడం ప్రజలను మరింత ఇబ్బందులకు గురి చేస్తోంది. గ్రామానికి నేరుగా వచ్చే బస్సు మార్గం లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎప్పుడో ఒక సమయంలో వచ్చే ఒకటి రెండు ఆటోల కోసం గంటల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా రవాణా సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు.

ప్రత్యేకంగా విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు ఈ రహదారిపై ప్రతిరోజూ ప్రయాణించాల్సి వస్తోంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు కూడా ప్రమాదకరమైన ఈ రహదారిపై ప్రయాణించాల్సి రావడం తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తోంది. గుంతల కారణంగా వాహనాలు ఎప్పుడు జారిపడతాయోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల ప్రకారం ఈ రహదారి సమస్య గురించి పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని స్థానికులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

గ్రామాభివృద్ధికి రహదారులు ప్రధాన ఆధారం. కానీ మైసిరెడ్డిపల్లి రహదారి పరిస్థితి మాత్రం పూర్తిగా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారిందని ప్రజలు చెబుతున్నారు. రహదారి మరమ్మతులు లేకపోవడంతో ప్రజలు రోజూ ప్రమాద భయంతో జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే ఈ రహదారిని మరమ్మతు చేసి సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే మైసిరెడ్డిపల్లి గ్రామానికి సరైన బస్సు సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



నగరనిజం

13 శుక్రవారం,మార్చి,2026

# తెలంగాణ బార్ కౌన్సిల్ ఎన్నికల్లో చరిత్ర సృష్టించిన

# పొన్నం అశోక్ గౌడ్, బర్ల సునీత





**పొన్నం అశోక్ గౌడ్, బర్ల సునీతను ఘనంగా సన్మానించిన రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్స్ కోర్టు ప్రత్యేక ప్రజా అభియోజకుడు బొడ్డు బిక్షపతి గౌడ్**

హైదరాబాద్, 12 మార్చి (నగర నిజం) : తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పొన్నం అశోక్ గౌడ్, బర్ల సునీత విజయం సాధించి చరిత్ర సృష్టించారు. జనవరి 30న జరిగిన తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 55 మంది మహిళలతో కలిపి మొత్తం 203 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఫిబ్రవరి 10 నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఎన్నికల ఫలితాల్లో మొదటి కట్ ఆఫ్ ఓట్లు 1085 సాధించి విజయం అందుకున్న అభ్యర్థిగా టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు. అలాగే 55 మంది మహిళా అభ్యర్థుల్లో మొదట విజయం సాధించిన మహిళగా బర్ల సునీత నిలిచారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్‌లో ప్రవేశించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. ఈ సందర్భంగా వారి ఘనవిజయాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్, హయత్ నగర్ కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ప్రత్యేక పోక్స్ కోర్టు ప్రత్యేక ప్రజా అభియోజకుడు బొడ్డు బిక్షపతి గౌడ్ తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ప్రాంగణంలో, హైకోర్టు న్యాయవాదుల సంఘం హాల్‌లో ఇద్దరినీ ఘనంగా సన్మానించారు.

NN TV
TELANGANA
నగర నిజం